
## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.


# నిజం చెప్తుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | మంగళవారం | 02-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:310 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## భారతీయుల ప్రతిభ
# అమోఘం

- ప్రతిభావంతులైన భారతీయులతో అమెరికాకు ఎంతో మేలు జరిగిందన్న మస్క్
- కొన్ని కంపెనీలు హెచ్-1బీ వీసా వ్యవస్థను దుర్వినియోగం చేశాయని వ్యాఖ్య

డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

ప్రతిభావంతులైన భారతీయుల వల్ల అమెరికాకు ఎంతో మేలు జరిగిందని టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రశంసించారు. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, కొన్ని కంపెనీలు హెచ్-1బీ వీసా విధానాన్ని దుర్వినియోగం చేశాయని, అందుకే అమెరికాలో కొన్ని వలస వ్యతిరేక విధానాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు.



## స్టాక్ మార్కెట్లో
# సరికొత్త చరిత్ర

- రెండో త్రైమాసిక జీడీపీ వృద్ధి గణాంకాలతో దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్లు
- సరికొత్త ఆల్ టైమ్ హై స్థాయికి చేరిన సెన్సెక్స్, నిఫ్టీ
- 86,000 మార్కుకు చేరువలో ట్రేడవుతున్న సెన్సెక్స్

డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త చరిత్ర సృష్టించాయి. రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు బలంగా 8.2 శాతంగా నమోదు కావడంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సానుకూల పరిణామాలతో సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే సూచీలు ఆల్ టైమ్ హై స్థాయికి చేరాయి.



## ఉచితాలు రాజకీయ వైఫల్యానికి
# నిదర్శనం

- అప్పులు చేసి తాయిలాలు పంచడం భవిష్యత్ తరాలపై భారం
- ప్రధాని మోదీ సైతం ఇప్పుడు ఉచితాల బాట పట్టారని విమర్శ

న్యూఢిల్లీ,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు
# పాటించాలి

- మేడారం అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష
- అధికారులు, ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి
- ఏ మాత్రం పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తీసుకుంటాం
- అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

మేడారం అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, ఏ మాత్రం పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేడారం అభివృద్ధిలో భాగంగా రాతి పనులతో పాటు రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి ఉండే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనులు సాగుతున్న తీరుపై ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో సాగాలని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని మరోసారి స్పష్టంగా చెప్పారు. నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని ఆదేశించారు.



## ప్రధాని మోదీనే
# నాటకాలరాయుడు

- శీతాకాల సమావేశాల తొలిరోజే మోదీపై విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు
- గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ
- బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ
- మోదీ తీరు కపటత్వమంటూ జైరాం రమేశ్ ఫైర్

న్యూఢిల్లీ,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి 'నాటకానికి' తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది" అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు.

## ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల
# సమావేశాలు

- 14 బిల్లులతో సిద్ధమైన కేంద్రం
- డిసెంబర్ 19 వరకు కొనసాగనున్న సమావేశాలు
- కొత్త ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అధ్యక్షతన తొలిసారిగా రాజ్యసభ



న్యూఢిల్లీ,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమైన వెంటనే, ఇటీవల మరణించిన సభ్యులకు ఉభయ సభలు సంతాపం ప్రకటించాయి. ఈ సమావేశాల్లో 14 కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవ్వగా, పలు ప్రజా సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు విపక్షాలు వ్యూహాలు సిద్ధం చేశాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, అణు ఇంధనం, కార్పొరేట్, బీమా, జాతీయ రహదారుల సవరణ వంటి ముఖ్యమైన బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది.



## కేరళ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ
# షోకాజ్ నోటీసులు

- సీఎం పీఏతో పాటు ఆర్థిక శాఖ మాజీ మంత్రికి కూడా..
- 2019లో మసాలా బాండ్ జారీలో ఫెమా రూల్స్ ఉల్లంఘన

డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాకిచ్చింది. విజయన్ తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# రైతుబంధు, రుణమాఫీపై కుట్ర

- రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్
- రైతుబంధును ఒకే పంటకు కుదించే కుట్ర చేస్తున్నారని మండిపాటు



హైదరాబాద్,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

## భారత్ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక ప్రగతిని ప్రపంచం
# గమనిస్తోంది

- పార్లమెంటులో డ్రామాలు కాకుండా విధానాలపై చర్చ జరగాలన్న ప్రధాని
- విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- సభలో డ్రామాలు వద్దు... పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హితవు



న్యూఢిల్లీ,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)

పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభలో డ్రామాలు వద్దని, దేశానికి అవసరమైన 'డెలివరీ' (ఫలితాలు) పైనే దృష్టి పెట్టాలని సోమవారం స్పష్టం చేశారు. నినాదాలు చేయడానికి బయట చాలా వేదికలు ఉన్నాయని, పార్లమెంటును మాత్రం విధాన రూపకల్పనకు పరిమితం చేయాలని ఆయన గట్టిగా సూచించారు. సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా ఎదుట మాట్లాడిన ప్రధాని, ఫలవంతమైన చర్చలు జరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ఈ శీతాకాల సమావేశాలు కేవలం ఒక సంప్రదాయం కాదని, దేశాన్ని శరవేగంతో ప్రగతి పథంలో నడిపించే ప్రయత్నాలకు కొత్త శక్తినిచ్చే మార్గమని ప్రధాని అన్నారు. "భారతదేశం ప్రజాస్వామ్య స్ఫూర్తితో జీవిస్తోంది. ఇటీవలి బీహార్ ఎన్నికల్లో భారీగా పోలైన ఓటింగ్, ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని బలపరిచింది. ప్రజాస్వామ్యం ద్వారా ఫలితాలు సాధించగలమని భారత్ నిరూపించింది. ప్రపంచం మన ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థల బలాన్ని నిశితంగా గమనిస్తోంది" అని ఆయన వివరించారు. విపక్షాల వైఖరిని ప్రధాని తీవ్రంగా తప్పుబట్టారు. "దేశం కోసం పార్లమెంటు ఏం ఆలోచిస్తోంది, ఏం చేయాలనుకుంటోంది అనే దానిపై ఈ సమావేశాల్లో దృష్టి సారించాలి.

## హిల్ట్ పాలసీ పేరుతో అక్రమాలు జరగకుండా
# చర్యలు తీసుకోవాలి

- హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం
- హిల్ట్ పాలసీలో వేల కోట్ల రూపాయల కుంభకోణం ఉందని బీజేపీ ఆరోపణ

హైదరాబాద్,డిసెంబర్1,(నిజం చెప్తుతాం)



తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్–హెచ్ఐఎల్‌టీ) పాలసీపై తెలంగాణ బీజేపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. హిల్ట్ పాలసీ పేరుతో వేల కోట్ల రూపాయల భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించింది. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం




సూర్యాపేట డిసెంబర్ 1(నిజం చెప్పుతాం) దేవాలయ అధ్యక్షులు అనంతుల గణేష్ రామలింగయ్య విద్యానగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలలో వాస్తవం లేదని, కొందరు కావాలనే వీడియోలు తీసి ఆలయ ప్రతిష్ట దెబ్బ తినే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య అన్నారు.ఆదివారం రాత్రి దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిత్యం అర్చనలు, అభిషేకాలు, హోమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్తీకమాసంలో జరిగిన పూజలలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారని అన్నారు.ఇటీవల సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిగిన రోజున ఊరేగింపులో భక్తులు సంతోషంగా నృత్యాలు చేస్తూ ఆలయంలోకి రావడం జరిగిందని అన్నారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ తాను గత 11 సంవత్సరాలనుండి దేవాలయంలో పూజలు చేస్తున్నానని అన్నారు. రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈ ప్రాంతంలో ఎంతగానో ప్రసిద్ధి చెందిందని, స్వాములు ఇక్కడికి వస్తున్నారని, తాము ఆలయ పవిత్రతను పెంచుతున్నామే తప్ప దెబ్బతినే కార్యక్రమాలు చేయడం లేదని అన్నారు.ఆలయంలో మహిళా భక్తులు నిత్యము సేవకు వస్తున్నారని, వారి మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ,అనంతుల సందీప్ కుమార్ ,అనంతల దుర్గాప్రసాద్, కమిటి సభ్యులు వాసా కృష్ణ, తెడ్ల ప్రభాకర్ రావు,భరత్, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

# తొగర్రాయి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బాలేబోయిన ఉమా పెద్ద వెలాద్రి నామినేషన్ దాఖలు



కోదాడ రూరల్, డిసెంబర్ 01( నిజం చెపుతాం) మండల పరిధిలోని తోగరాయి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి బాలే బోయిన ఉమా పెద్ద యాలాద్రి సోమవారం తొగర్రాయి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తొగర్రాయి మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాలబోయిన ఉమా పెద్ద వేలాద్రి ని. గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలే బోయిన ఉమా పెద్ద వేలాద్రి, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గాయం శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు బాలే బోయిన బాలరాజు తొగర్రాయి మాజీ సర్పంచ్ రామారావు ఎస్ కే లాలు అమరబోయిన ఉపేందర్, తిరుపతయ్య, మునగ మధు తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా కాసాని సంధ్య వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు



కోదాడ రూరల్, డిసెంబర్ 01( నిజం చెపుతాం ) కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కాసాని సంధ్యా వెంకటేశ్వర్లు సోమవారం కూచిపూడి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కాసాని సంధ్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేషు, శెట్టి బాబురావు,చాప తిరుపతి, శెట్టి చంద్రయ్య, రామకృష్ణ, రాముడు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, తెలగోర్ల గంగయ్య, తెలగోర్ల కొండా, పురం శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాలపురం సర్పంచ్ అభ్యర్థిగా పోతురాజు సత్యనారాయణ నామినేషన్ దాఖలు



కోదాడ రూరల్, డిసెంబర్ 01( నిజం చెపుతాం) కోదాడ మండల పరిధిలోని అల్వాలపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి పోతురాజు సత్యనారాయణ అల్వాల్ పురం నుండి ర్యాలీ నిర్వహించి సోమవారం గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తిని హనుమంతరావు మాట్లాడుతూ వాల్ పురం గ్రామ ప్రజలు. పోతురాజు సత్యనారాయణ ను గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదాడ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బతినేని హనుమంతరావు సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు, వరప్రసాద్,ఇర్ల నర్సిరెడ్డి పోతురాజు హరికృష్ణ, గొటేముక్కల కోటి నారాయణ, బద్రి శెట్టి వెంకటనారాయణ ,కంబాల స్వామి, బండారు శ్రీను ,మాతంగి ప్రభాకర్ రావు, గోసు గోపి, కంబాల అప్పారావు, గోసు నాగరాజు , రాయపూడి కాటమరాజు, గోసు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం



హుజూర్ నగర్ డిసెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లో సోమవారం నాడు సీతారాం నగర్ 25వార్డ్ చెందిన బంటు లక్ష్మి కీ గత 6నెలల క్రితం సీఎం రిలిఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకున్న దరిమీల వచ్చిన 17,500 రూపాయల చెక్ ను ఈ రోజు జిల్లా డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి కలసి అందించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరవాత వైద్య అవసరం ఉండి వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సీఎం రీలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం అయ్యిందనీ, పేద ప్రజలకు వరం ల మారింది అని, గత పాలకులు పేద ప్రజలకు సంబంధించిన చెక్కుల విషయంలో కూడా అవకతవకలు చేశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిరుపేదలకు తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నదని, మూడో విడతలో హుజూర్నగర్ నియోజకవర్గంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను అన్ని గ్రామ పంచాయతీలలో గెలిపించుకొని క్లీన్ సీప్ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 25 వ వార్డు ఇంచార్జ్ సులువ.చంద్రశేఖర్, హుజూర్ నగర్ ఉత్తమ్ సోషల్ మీడియా ఇంచార్జి దగ్గుపాటి బాబురావు,బంటు సతీష్, మాదాసు శశి, సైదా తదితరులు పాల్గొన్నారు

# రెడ్లకుంట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోలంపల్లి మస్తాన్ నామినేషన్ దాఖలు



కోదాడ రూరల్, డిసెంబర్ 01( నిజం చెపుతాం) కోదాడ, మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోలంపల్లి మస్తాన్ సోమవారం రెడ్లకుంట నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పోలంపల్లి మస్తాన్ మాట్లాడుతూ గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కనగాల నాగేశ్వరరావు,సాదినేని అప్పారావు, కునుగుంట్ల శ్రీనివాసరావు,మల్లెల పుల్లయ్య, కొండా మురళీకృష్ణ,జాస్త రామారావు, పిడమర్తి బ్రహ్మం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాతో ప్రజలు జాగ్రత్తగా మరియు అప్రమత్తంగా ఉండాలి

**- పాలకుడు సబ్ ఇన్స్పెక్టర్ సూచన**



పాలక వీడు డిసెంబర్ 1 నిజం చెబుతా%శీ% న్యూస్ పాలకవీడు మండల ప్రజలకి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో సున్నితంగా వ్యవహరించకపోతే ప్రమాదం అంచున నిలబడ్డట్టేనని, స్నేహపూరిత వాతావరణం లో సహోదరుభావతో తో జరగాల్సిన ఎన్నికల సమయంలో గ్రామాలల్లో %ష్ట్రఫ్ం ఖజూజూ , ఖీఖఎవఎశీశీఎ, ×అర్ఖుస్త్రతీఖుఎ% మొదలైన సోషల్ మీడియా వేదికలో ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టే/ ద్వేషపూరిత/ వర్గ వైషమ్యాలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు,పోస్టులు,వీడియో లు పెడితే పెట్టిన వారి పై కఠినపరమైన చర్యలు తీసుకొనబడతాయని. అదే విధంగా %ష్ట్రఫ్యిఖజూజూ% గ్రూప్లో రెచ్చగొట్టే విదంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ ల పై కూడా చర్యలు తీసుకొనబడతాయని ఎన్నికల సమయం లో శాంతి భద్రతలకు పాలకవీడు మండల ప్రజలందరూ సహకరించగలరని ఆయన కోరారు

# వలస ఓటర్ల పై ప్రధాన పార్టీల దృష్టి

**- రాజకీయ సమీకరణలకు కీలకంగా మారిన వలస ఓటర్లు**


**- ఇళ్లకు తిరిగి రప్పించేందుకు ప్రధాన పార్టీల వ్యూహాలు వేగం**



నాగారం డిసెంబర్. 01. నిజం చెపుతాం గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలకు, ఇతర రాష్ట్రాలకు, వెళ్లిన వలస కార్మికులు ఎన్నికలసమయంలో కీలక ఓటు బ్యాంక్ గా మారుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రాజకీయ పార్టీలు వలస ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రత్యేక ప్రచారాలు, ప్రయాణ సౌకర్యాలు, కుటుంబ , సంప్రదింపులు,వంటి వ్యూహాల ను అమలు చేయడం మొదలు పెట్టారు. స్థానిక సెకండ్ లీడర్లు పట్టణాల్లో క్యాంపులు నిర్వహిస్తూ, గ్రామ కమిటీల ద్వారా, కుటుంబ సభ్యులతో సమన్వయం చేసి ఓటర్లను రావడానికి ప్రోత్సహిస్తున్నారు. పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు రసవంతంగా మారుతున్నాయి


# "ఆర్జీయూకేటీ బాసరలో విజయవంతంగా ముగిసిన ఏ.ఐ, పి.ఈ.జి.ఏ ఎమర్జింగ్ టెక్నాలజీలపై అంతర్జాతీయ వెబినార్ సీరిస్"




డిసెంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఆర్జీయూకేటీ బాసర ఐ.ఈ.ఈ.ఈ. విద్యార్థి శాఖ, ఐ.ఈ.ఈ.ఈ. కంప్యూటర్ సొసైటీ–కొలంబియా సెక్షన్, ఐ.ఈ.ఈ.ఈ రీజియన్ 3, రీజియన్ 10 సహకారంతో, 2025 నవంబర్ 1 నుండి 29 వరకు జరిగిన "ఏ.ఐ, పి.ఈ.జి.ఏ. ఎమర్జింగ్ టెక్నాలజీస్" పై తన అంతర్జాతీయ వెబినార్ సిరీస్ను విజయవంతంగా ముగించింది. ఈ సిరీస్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ (వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ ఇ. మురళి దర్శన్ (ఓఎస్డి) మరియు డా. నమాని రాకేష్ (కౌన్సిలర్, ఐఇఇఇ ఎస్బి ఆర్జియుకెటి బాసర్), శ్రీ సాయిరోహిత్ తుమ్మరకోటి మార్గదర్శకత్వంలో రూపొందింది.ఈ కార్యక్రమంలో భారతదేశం, యుఎస్ఎ, కొలంబియా ఇతర ప్రాంతాల నుండి పాల్గొనేవారిని ఆకర్షించే విధంగా బహుళ నిపుణుల సెషన్లు జరిగాయి. ఈ సిరీస్ ప్రపంచ విద్యా సహకారాన్ని మెరుగుపరిచింది, విద్యార్థులలో %ూా×% మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అవగాహనను బలోపేతం చేసింది. ప్రపంచ స్థాయి అభ్యాస అనుభవాలను అందించడంలో ఆర్జీయూకేటీ బాసర నిబద్ధతను బలోపేతం చేసింది. అన్ని సెషన్లు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047





డిసెంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 జూమ్ సమావేశం హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి శాంతి భద్రత పరిపాలన సామర్థ్యం పెంపు స్మార్ట్ గవర్నెన్స్ లాంటి ముఖ్యంశాలపై దృష్టి సారిస్తూ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 జూమ్ సమావేశం న నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐపీఎస్ అధికారులు డిప్యూటేషన్ యూనిట్ల అధికారులు చీఫ్ ఆఫీస్ కు చెందిన స్టాఫ్ ఆఫీసర్లు హాజరయ్యారు రాష్ట్ర భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం సాంకేతిక పరిజ్ఞానం వినియోగం భవిష్యత్తు పట్టణ గ్రామీణ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా పోలీసింగ్ విధానాలు మెరుగుపరచడం పై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది నిర్మల్ జిల్లా నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ ఈ జూమ్ సమావేశానికి హాజరై జిల్లాలోని అమలు చేస్తున్న మంచి పద్ధతులు భద్రత చర్యలు ప్రజాసేవల విస్తరణ కోసం చేపడుతున్న వినూత్న విధానాలను గురించి వివరించారు అదే సమయంలో భవిష్యత్తులో తెలంగాణను ఒక గ్లోబల్ లీడర్ గా నిలబెట్టే దిశగా పోలీస్ శాఖ పాత్ర నూతన వ్యూహాలు సాంకేతిక ఆధారిత సేవల విస్తరణ వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు రాష్ట్రంలోని ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసే స్మార్ట్ స్పందనాత్మక పారదర్శక పోలీస్ సింగ్ పైపు అడుగులు వేయడానికి ఈ సమావేశం కీలకంగా నిలిచిందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు

# శబరిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- పరమహంస శివ నంద భారతి**





నేరడిగొండ డిసెంబర్ 01(నిజం న్యూస్, రిపోర్టర్ ):నేరడిగొండ మండలంలోని బుద్దికొండ గ్రామ శివారులో గల శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు శ్రీ శబరిమాత ఆశ్రమ 30వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో గల శబరిమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని ఆశ్రమ స్వామి శివనంద భారతి శాలువతో సన్మానించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, సరిచంద్, లవకుమార్ రెడ్డి, రాథోడ్ సురేందర్, శేఖర్,బొడ్డు సుభాష్ గౌడ్, సి. శంకర్,పుల్లోళ్ల సీతారాం, విలాస్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ భవన్ నూతన కమిటీ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి,డిసెంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గోపినగర్ అంబేద్కర్ భవన్ లో నూతన కమిటీను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ శ్రీమతి రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన అంబేద్కర్ భవనంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం నూతన కమిటీ బాడీ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానికవాసుల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులుగా రమేష్, గౌరవ అధ్యక్షులుగా మల్కయ్య, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సలహాదారునిగా నర్సింహా మరియు రవీందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నూతన కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే అని అన్నారు. గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ కాలనీలలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ధ్యేయంగా అన్ని రకాలుగా కృషి చేసానని, ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ భవన్ లో కమిటి వారి డిమాండ్స్ మేరకు ప్రహరీ గోడ, బాత్రూమ్ మరియు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమ ఎంపికకు సహకరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ.. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ముసలయ్య, రాజ్ కుమార్, విజయలక్ష్మి, ఆనంద్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, సాయినాథ్, వెంకటేష్, నర్సింహా, సైదులు యాదవ్, దస్తగిరి, ప్రభాకర్, యేసు, పెంటయ్య, మహేష్, అశోక్, తుకారామ్, కార్తీక్, కమిటీ సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఏడు సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన అద్భుత విజయం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఏబీవీపీ నేతృత్వంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు ) స్టూడెంట్స్ యూనియన్‌కు 28 నుండి 30 నవంబర్ వరకు 71వ ఏబీవీపీ జాతీయ మహాసభ, దేహరాదున్ లో ఘన సన్మానం జరిగింది. 7 సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన ఈ అద్భుత ఎన్నికల విజయాన్ని సభ చర్చించి, గొప్ప విజయం అని కొనియాడింది. స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సివా పాలేపు మరియు ఇతర యూనియన్ సభ్యులకు నిర్వహించిన ఈ సన్మానం ఏబీవీపీ - హెచ్ సి యు కార్యకర్తలందరికీ అపారమైన ఆనందాన్ని ఇచ్చింది. ఈ సన్మానం ఏబీవీపీ జాతీయ



అధ్యక్షుడు %ణతీ%. రఘురాజ్ కిషోర్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి %ణతీ%. వీరేంద్ర సోలాంకి చేత నిర్వహించబడింది.

# బదిలీపై వెళ్తున్న ఏ ఎస్ పి అవినాష్ కుమార్‌కు వీడ్కోలు







**-జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల ఐపిఎస్**

డిసెంబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్ కు ఘన వీడుకోలు కొత్తగూడెం బదిలీ సందర్భంగా సత్కరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ భవిష్యత్తులో మరింత ఉన్నత సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్షించారు బైంసా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న అవినాష్ కుమార్ ఐపిఎస్ కొవ్వు కొత్తగూడెం బదిలీ అయిన సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నిన్న జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అవినాష్ కుమార్ ఐపీఎస్ బైంసా సబ్ డివిజన్ ప్రాంతంలో అత్యంత నిబద్ధతతో ప్రజలతో సాహిత్యంగా పనిచేశారు భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి పోలీసులు శాఖకు మరింత గౌరవం మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నట్టు తెలిపారు అవినాష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ ఎస్పీ మేడం నాకు ఎంతో మార్గదర్శనం చేశారు మేడం వద్ద పనిచేయడం ద్వారా అనేక విషయాలు నేర్చుకున్నాను నేర్చుకున్న అనుభవాలను కొత్త బాధ్యతలోను కొనసాగించి మరింత శ్రద్ధతో పని చేస్తాను అని తెలిపారు ఈ వీడుకోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్ నిర్మల్ జిల్లా ఏఎస్పీ రాజేష్ మీన ఇన్స్పెక్టర్ ఆర్ ఐ లు ఎస్సైలు ఆర్ఎస్ఐలు ఉన్నారు

# బీజేపీ-టీడీపీ-జనసేన బలపరిచిన సర్పంచ్ నామినేషన్ రిజెక్షన్‌పై ఆందోళన



భద్రాచలం డిసెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో బీజేపీ, టీడీపీ, జనసేన మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ నామినేషన్ రద్దుపై మూడు పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి.నామినేషన్ దాఖలు సమయంలో ఐటీ రిటర్నులు, ఆస్తి వివరాలు సహా అవసరమైన అన్ని పత్రాలు సమర్పించామని, అధికారులు కూడా "అన్ని సరిగా ఉన్నాయి" అని స్పష్టంగా తెలిపారని నాయకులు మీడియాకు వివరించారు.మూడు విడతల్లో అధికారులు ఏమైనా లోపాలు ఉన్నాయా అని అడిగినా "పూర్తిగా సరి" అని చెప్పిన తర్వాత, రాత్రి 8 గంటలకు అకస్మాత్తుగా మైక్ ద్వారా నామినేషన్ రిజెక్ట్ చేసినట్లు ప్రకటించారని తెలిపారు.ఈ అనూహ్య నిర్ణయంపై ఉన్నతాధికారులకు వెంటనే ఫిర్యాదు చేసినట్లు నాయకులు వెల్లడించారు.ఈ ప్రెస్ మీట్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, టీడీపీ నేతలు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారామ్, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి ఉన్నత పాఠశాలలో గీతా జయంతి కార్యక్రమం





నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01 ( నిజం చెపుతాం) శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల నారాయణపేటలో గీతా జయంతి కార్యక్రమంలో జగద్గురు శ్రీమన్ మధ్వాచార్య మూల మహా సంస్థానం ఉడుపి కృష్ణ సోదె వాదిరాజ మఠం పీఠాధిపతులు పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ 1008 శ్రీశ్రీశ్రీ విశ్వవల్లభ తీర్థ శ్రీ పాదుల స్వామీజీ గారిచే విద్యార్థులకు గీతా జయంతి సందేశం ఇవ్వడం జరిగింది. మనకు జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా మనం మొదట చెప్పుకున్నది తల్లితోనే అర్జునితో శ్రీకృష్ణుడు గీతోపదేశం చేశాడు భగవద్గీత మన అందరికీ ధర్మం, కర్తవ్యం, ఆత్మవిశ్వాసం ఎలా ఉండాలో నేర్పే మహోన్నత గ్రంథం. ఈ గీత జయంతి సందర్భంగా మీరు అందరూ గీతలోని బోధనలను జీవితంలో ఆచరించాలని ఆశీర్వదిస్తున్నాను. మనిషిని ధర్మమార్గంలో నడిపించే శాశ్వత గ్రంథం అని పేర్కొన్నారు. విద్యార్థులు గీతలోని బోధనలను రోజువారీ జీవితంలో ఆచరించి, ఆత్మవిశ్వాసం, శ్రద్ధ, కర్తవ్యనిరతితో ముందుకు సాగాలనిభారతీయ సంస్కృతిని నిలబెట్టే నాలుగు మహా తత్త్వాలు ు గంగా, గాయత్రి, గీత, గోవిందం అని పేర్కొన్నారు. ఇవి మన ఆత్మశుద్ధి, మనస్సు పరిమళం, జీవన దిశ, పరమాత్మ అనుభూతి కోసం మార్గదర్శకాలు అని తెలిపారు.గంగా పవిత్రతకు ప్రతీకబీ జీవన శుచితను నేర్పుతుంది.గాయత్రి బుద్ధి%-%ప్రకాశాన్ని ప్రసాదించే మహా మంత్రం.గీత ధర్మం, కర్తవ్యం, ఆత్మబలాన్ని తెలియజేసే శాశ్వత గ్రంథం.గోవిందం భక్తిలో ఏకత్వం, దేవునిలో ఆశ్రయం పొందే మార్గం. గోవిందుడు గోవులను ఏ విధంగా కాపాడిందో మనని కూడా ఆ విధంగా కాపాడుతాడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధక్షులు శ్రీ రతంగ పాండు రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గౌడ్ గారు, సత్యనారాయణ గారు, జిల్లా కార్యదర్శి సీతారాములు గారు, పాఠశాల సహకారదర్శి రఘురామయ్య గౌడ్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్య మాతాజీలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటాలి

**- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లాలో జరిగే పంచాయితీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచులను గెలుచుకుని బిజెపి సత్తా చాటాలని నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందనిఅన్నారు.ఇంతవరకు ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని ప్రజల వ్యతిరేక త మూట కట్టుకున్నది అని అన్నారు.కానీ కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చేందుకు పచ్చి అబద్దాల వాగ్దానాలతో ప్రజల ను మోసం అధికారంలోకి వచ్చి ప్రజలను చేసిందనీ అన్నారు.ప్రజలు 20 నెలలకే విసిగి పోయారని అన్నారు.దానికి పార్టీ కార్యకర్తలు సొమ్ము చేసుకుని అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకోవాలని పిలుపు నిచ్చారు.

# నాడు ఐదు నేడు 30 కిపైగా... ప్రసవాల సంఖ్య

**- ప్రసవాలకుఅడ్డా..చర్ల ఎమ్. సిహెచ్....**



చర్ల డిసెంబర్ 1 (నిజం చెపుతాం) చర్ల ప్రభుత్వ సిహెచ్ లో ప్రజలకు అందుబాటులోకి ఎం సి హెచ్.లోకి మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చినట్లు సుపరింటెండెంట్ బి సాయి వర్ధన్ తెలిపారు. ఎమ్. సిహెచ్. లో నాడు ఐదు. ప్రసవాల సంఖ్య ఉండేదని నేడు 30కి పైగా ప్రసవాల సంఖ్య పెరిగిందని సూచించారు జిల్లా డి సి హెచ్ ఎస్ వైద్య అధికారిబి రాహుల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్. జితేష్ వి. పాటిల్ సహకారంతో ఐటిడిఏ పివో బి రాహుల్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సారవతో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం. పాయింట్ రెండు లో వైద్య సేవలు పొందిన మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నట్లు తెలిపారు. పాయింట్ త్రీ లో తెలంగాణ హెల్త్ సెక్రటరీ సామాజిక ఆరోగ్య కేంద్రం బృందానికి అభినందనలు తెలిపారు. పాయింట్ నాలుగు లో మండల ప్రజలు మరికొన్ని వైద్య సేవలను వినియోగించుకోవాలని సాయి వర్ధన్. డా. రాంప్రసాద్. కె. శ్రావణి సూచించారు.

# అధికారం పార్టీకి కొమ్ము కాస్తున్న ఎన్నికల అధికారులు

**- బిఆర్ఎస్ పార్టీ ఆరోపణ.**



భద్రాచలం డిసెంబరు 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల విషయంలో అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు కొమ్ముకాస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధనలు అనుసరించి అనర్హుడైనప్పటికీ స్క్రూట్ నీలో అతని పేరు తొలగించకుండా అధికార పార్టీ వత్తిల్లకు ఎన్నికల అధికారులు తలవంచటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలను ఎందుకు తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరమని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు తాము సహకరిస్తూ ఉంటే ఎన్నికల అధికారులు ఈ రకంగా అధికార పార్టీకి వత్తాసు పలకటం, అనర్హులను సమర్థించటం ప్రజాస్వామ్య వ్యవస్థలో సబబు కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని డ్రామాలాడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు.

# మానే'పట్ల స్థానికులు సానుకూలం ...!

**- వివాద రహితుడు,పట్టణ అభివృద్ధి కాముకుడు**
**- అన్ని వర్గాల ప్రజలకు హితుడు మచ్చలేని ఉద్యమ నేత**
**- వేలెత్తి చూపించలేని వైనం అందుకే స్థానికులు 'మానే' వైపే**



భద్రాచలం డిసెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు దాదాపు 12 ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో స్థానికుల్లో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ కూటమిగా ఏర్పడ్డాయి. సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన మానే రామకృష్ణ పట్ల స్థానికులు సానుకూలంగా ఉన్నట్లు అవగతం అవుతోంది. వీఆర్వో గా గతంలో పనిచేసి ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మానే రామకృష్ణ తెలంగాణ ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ తరపున 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినప్పటికీ పార్టీని మాత్రం వీడలేదు. పార్టీని అంటిపెట్టుకొని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలీకృతులయ్యారు. భద్రాచలం పట్టణంలో మానేకు మంచి పేరే ఉంది. గిరిజనేతరులు ఈ పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరికీ మానే నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంది. అందరితోనూ కలిసి ఉండటం, ఎటువంటి రిమార్కు కూడా తనపై లేకపోవటం మానేకు ఈ ఎన్నికల్లో కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. మానే చక్కని వ్యక్తిత్వమే ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు.హంగు ఆర్భాటం లేకుండా మానే నడవడిక, జీవన విధానం స్థానికులను ఆకట్టుకుంటోంది. ఎటువంటి వివాదాల్లో కూడా మానే తలదూర్చలేదు. భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ కుర్చీ మానేకే ఆనుతుందని, హుందా వస్తుందని పలువురు మానే వైపే చూస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో మానేకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా పలువురు భావిస్తున్నారు. మానే రామకృష్ణ సర్పంచ్ గా గెలిస్తే పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటం హాయ్ ఏమన్నా ప్రచారం స్థానికంగా జరుగుతోంది. రాజకీయాలకతీతంగా 'మానే'ను గెలిపించుకోవడానికి పట్టణ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి అవగతం అవుతోంది.

# గ్రామంలో ఎన్నికల జోష్ పెంచిన స్వతంత్ర అభ్యర్థి, మాగి మాధవి

తిరుమలాయపాలెం డిసెంబర్ 01 నిజం చెపుతాం న్యూస్..హస్నాబాద్ గ్రామంలో ఎన్నికల వేడి మెల్లగా పెరిగిపోతున్న సమయంలో, స్వతంత్ర అభ్యర్థి మాగి మాధవి నేడు ఘనంగా నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామం రాజకీయంగా కదిలిపోయింది. సాధారణంగా రాజకీయ పార్టీల ఆధ్వర్యంలోనే జోరుగా సాగే నామినేషన్ ర్యాలీలు..ఈసారి ఒక స్వతంత్ర అభ్యర్థి చుట్టూ ఇంతటి జనసందోహం కనిపించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**గ్రామంలో మహిళల సందడి,యువత ర్యాలీకి చేరిక..**

మాగి మాధవి ఇంటి ముందు 11 గంటలకే జనాలు చేరడం ప్రారంభించారు. మహిళలు తాంబూలం, పూలతో స్వాగతానికి సిద్ధమై ఉండగా, యువత హర్షధ్వనాలతో ముందడుగు వేసింది. "మాధవి%ొ% మాధవి%ొ%" అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధులన్నింటినీ దాటి ర్యాలీ సాగింది.ర్యాలీలో పాల్గొన్న ఒక యువకులు మాట్లాడుతూ.."ఇప్పటి వరకు ఇక్కడ ఏ అభ్యర్థిపైనా ఇలాంటి స్పందన చూడలేదు. పార్టీలన్నీ మాకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదు. అందుకే మేము ఈసారి కొత్త వ్యక్తిని ప్రోత్సహిస్తున్నాం" అని చెప్పాడు.

**కులమతాలకు అతీత మద్దతు..ప్రజల విశ్వాసమే ప్రధాన బలం**

గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు పాల్గొనడం గమనార్హం. సాధారణంగా ఎన్నికల సమయంలో కుల, రాజకీయ వర్గీకరణలు స్పష్టంగా కనిపించే హస్నాబాద్ ఈసారి ఏకమైన తీరు ప్రదర్శించడం స్థానిక పెద్దల దృష్టిని ఆకర్షించింది.నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ.."గ్రామంలో నీటి సమస్య, రోడ్లు, వీధి దీపాలు..ఎన్ని చెప్పినా సమస్యలే. పెద్ద పార్టీలు గెలిచాక మమ్మల్ని పట్టించుకోవడం లేదు. అందుకే మేము మాధవికి మద్దతు ఇస్తున్నాం" అని తెలిపారు. అనంతరం ఆమె కార్యాలయం బయట నిలబడి ఆమె మీడియాతో మాట్లాడుతూ.."ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు. హస్నాబాద్ ప్రజల పోరాటం. పార్టీ బలంపై కాదు,ప్రజల బలంపై గెలుస్తాను. నేను ఇచ్చేది హామీ కాదు "బాధ్యత"అని వ్యాఖ్యానించారు.

**అధికార..ప్రతిపక్ష పార్టీలను విమర్శించిన గ్రామస్థులు..**

పార్టీలు ఇక్కడికి ఎన్నికల సమయంలోనే వస్తాయి. వాగ్దానాలు చేసి వెళ్తాయి. మళ్లీ ఐదేళ్లు ముఖం కూడా కనిపించదు. అందుకే ఈసారి మా అభ్యర్థినే మేము ఎన్నుకుంటున్నాం. మాగి మాధవి చాలా సంవత్సరాలుగా గ్రామ సమస్యల్లో ముందుండి పనిచేసింది" అని తెలిపారు.ఈ నామినేషన్ తరువాత హస్నాబాద్‌లో నిజంగా టఫ్ ఫైట్ నెలకొంటుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా స్థానికంగా రెండు ప్రధాన పార్టీల మధ్య ఇటీవల నెలకొన్న అంతర్గత వర్గపోరు,స్వతంత్ర అభ్యర్థికి అదనపు లాభంగా మారుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



# అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తా..

**- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మూడు రోజుల నిరాహార దీక్ష చేశా**

**- నిధులు సాధించా. చిత్తశుద్ధి లేని పార్టీల వల్ల పనులు నిలిచిపోయాయి.**

**- అవకాశం ఇవ్వండి, నిర్మాణం పూర్తి చేసి చూపిస్తా..**

**- సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ హామీ.**



భద్రాచలం డిసెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ నందు గత 25 సంవత్సరాల నుండి ఎటువంటి పురోగతి లేకుండా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరంలోపు పూర్తి చేసి భద్రాచలం ప్రజలకు అందజేస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు,సుమారు 25 సంవత్సరాల క్రితం నుండి ఖాళీగా ఉన్న స్థలంలో సున్నం రాజయ్య భద్రాచలం శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మూడు రోజులు నేను, అల్లాడి పౌల్ రాజు, కొంతమంది మిత్రులం కలిసి నిరాహార దీక్ష చేసి సున్నం రాజయ్యకు వినతిపత్రం అందించడం జరిగిందని, దానికి స్పందించిన సున్నం రాజయ్య అసెంబ్లీలో ప్రస్తావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం అండ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అప్పటినుండి అనేక ఆటుపోట్ల మధ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి ఉండడం బాధాకరమన్నారు. అనేకమంది అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ భవన్ ను పూర్తి చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఒక సంవత్సరంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని ఆయన హామీ ఇచ్చారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితోవ్యవహరించకపోవడంతోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉండి భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం కలిగేలా ఉందన్నారు. ఓటు వేయండి. ఒక్క అవకాశం ఇవ్వండి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మీకు అందుబాటులోకి తీసుకువచ్చి అతి తక్కువ ఖర్చులో అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

# సుర్దేపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గరిడేపల్లి సుజాత రామారావు నామినేషన్ దాఖలు.



పాలేరు, సుర్దేపల్లి, డిసెంబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సూర్దేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గరిడేపల్లి సుజాత రామారావు సుద్దేపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బండారు వెంకటేశ్వరరావు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఊరేగింపుగా విచ్చేసి మంద్రాజుపల్లి లో నామినేషన్ వేయడం జరిగినది. ఈ సందర్భంగా నామినేషన్ వేసిన అభ్యర్థి గరిడేపల్లి సుజాత రామారావు మాట్లాడుతూ, కొన్ని శతాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి మా కుటుంబ పరంగా ఎంతో సేవ చేసామని, ఇంకా భవిష్యత్తులో మా బొందిలో ప్రాణం ఉన్నంత సుర్దేపల్లి గ్రామ అభివృద్ధికి మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ సుద్దేపల్లి గ్రామాన్ని నియోజకవర్గంలోనే అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచుతామని, మీరు తప్పకుండా మాకు సహాయ సహకారలు అందించి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ గృహనిర్మాణ కమిటీ సభ్యులు, కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువతీ, యువకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సుద్ధవాగు తండా బి ఆర్ ఎస్ అభ్యర్థికే మా సపోర్టు, అడ్డంకులు ఎన్ని ఎదురైనా అతని గెలిపిస్తాం

**- కాకరవాయిలో సర్పంచ్ టికెట్ కోసం కాంగ్రెస్ రెండు వర్గాల మధ్య బలమైన పోటీ**

**- కాకరవాయి టికెట్ ఆలస్యం, వర్గాల మధ్య ఉద్రిక్తత.**



తిరుమలాయపాలెం నిజం చెబుతాం న్యూస్.,కాకరవాయి ముజాహిద్ పురం గ్రామ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్‌లో వర్గపోరు కాస్త ఎక్కువైంది.

నామినేషన్లు ప్రారంభమైన రెండో రోజుకి కూడా అభ్యర్థి ఎంపికపై స్పష్టత రాకపోవడంతో, స్థానిక నేతలు మరియు కార్యకర్తల్లో అసహనం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సర్పంచ్ టికెట్ కోసం రెండు ప్రధాన వర్గాలు పోటీపడుతున్నాయి. ఒక్కో వర్గం తమకున్న బలం, కుల సమీకరణలు, గత ఎన్నికల ఫలితాలు, గ్రామస్థాయి ప్రభావం వంటి అంశాలను అధిష్టానానికి వినిపిస్తూ టికెట్ తమకే ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నాయి. అయితే వర్గ పోరు కారణంగా కాంగ్రెస్ అధిష్టానం ఇరుకులో పడిపోయినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు ఎవరి వైపు?..

**ఒక వర్గానికి గ్రామస్థాయిలో కొంత బలం ఉన్నప్పటికీ..**

మరో వర్గానికి మండల, జిల్లా స్థాయి నేతల మద్దతు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం ఏ వర్గాన్ని నెగ్గదీసుకుంటుందో అని పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.

**టికెట్ ఒక్క వర్గానికి దక్కితే పరిణామాలు..**

ఒక వర్గానికి టికెట్ కేటాయిస్తే,మరో వర్గం స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.స్వతంత్ర అభ్యర్థి బరిలో దిగితే కాంగ్రెస్ ఓట్లు చీలిపోయే ప్రమాదం తప్పదని విశ్లేషకులు అంటున్నారు.దీంతో ప్రత్యర్థి పార్టీకి లాభం చేకూరే అవకాశం కూడా ఉంది.

**చివరిగా ఏమవుతుందో?..**

స్థానిక సమీకరణలు, గ్రామ రాజకీయాలు, కులాధార బలాలు ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ అధిష్టానం అత్యంత జాగ్రత్తగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే నిర్ణయం ఎంత ఆలస్యం అవుతుందో, అంతగా వర్గపోరు మరింత ముదురుతుందని సమాచారం..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 25 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్ర బృందం**

**- ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు**



భద్రాచలం డిసెంబరు 1(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం,సారపాక లోని సెయింట్ తెరిసా పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు వేదికైంది,సెయింట్ తెరిసా పాఠశాలలో 1991నుండి 2001 సంవత్సరం వరకు కలిసి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు .25 సంవత్సరాల తర్వాత ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా కొంతమంది వ్యాపార రీత్యా ,కొంతమంది వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారందరిని ఇక్కడ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలు జరపడం వలన మిత్రుల కష్టసుఖాలు తెలుసుకుని మేమున్నామ్మనే నమ్మకాన్ని అందరిలో కలిగించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో 1991 నుండి 2001 వరకు చదివిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడాలి

నేరడిగొండ డిసెంబర్ 01(నిజం న్యూస్, రిపోర్టర్ ) నేరడిగొండలో బజార్హత్నూర్, నెరడిగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ మరియు సోనాల మండలాల కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. అనంతరం నెరడిగొండలో బజార్ హత్నూర్, నెరడిగొండ మండలాల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కష్టపడాలని, పార్టీలోనే విభేదాలు పెట్టుకోకుండా గ్రామ అభివృద్ధి పార్టీ బలోపేతమే ప్రధాన ఎజెండాగా పని చేయాలని సూచించారు.



# పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్ట 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. సోమవారం రోజున గోపనపల్లి గ్రామంలోని దేవుని గుట్ట పైనా శ్రీ పోచమ్మ మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేసి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం ను నిర్వహించి, నైవేద్యం సమర్పించి, ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు రవీంద్ర ప్రసాద్ దూబే , కోశాధికారి కె.నర్సింహ, కార్యదర్శి పి.నర్సింగ్‌రావు, తలారి పద్మ , అరుణ మొదలగు వారితో పాటు భక్త జనులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి



సోమాజిగూడ డిసెంబర్ 1(నిజం చెప్తాం) కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని బీసీ జనసభ, బీసీ సంఘాలు, యాదవ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజారాం యాదవ్ మాట్లాడుతూ%ొ% ఎల్లమ్మగూడెంకి చెందిన లక్ష్మీ యాదవ్, యాదగిరి యాదవ్ చేసిన గాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యాదగిరి యాదవ్‌పై కుల దూషణలు, చిత్రహింసలు, హత్య బెదిరింపులు జరిగాయన్నారు. అయినప్పటికి తిరిగి పోలీసులే బాధితుడిపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. గతంలో కూడా కోమటిరెడ్డి ఇలాంటి దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. తక్షణమే బాధితులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, నవంబర్ 29న యాదగిరి యాదవ్‌ను కిడ్నాప్ చేసి హత్యాయత్నం చేసిన కేసులో రౌడీషీటర్ సందీప్ రెడ్డిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంపై చర్యలు తీసుకోకపోవడాన్ని ఖండిస్తూ డిసెంబర్ 5న చలో ఎల్లమ్మగూడెం, డిసెంబర్ 10న చలో గన్‌పార్క్ నిర్వహిస్తామని తెలిపారు. వెనుకబడిన వర్గాల ఎదుగుదలకు కోమటిరెడ్డి అడ్డంకిగా మారారని, బీసీ సమాజం ఏకమై సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెరుకు సుధాకర్, మేకల రాములు యాదవ్‌లు,ఓర గంటి వెంకటేష్ గౌడ్, లొడంగి గోవర్ధన్ యాదవ్, కాటమ్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

# ఎలా బ్రతకాలో నేర్పేదే భగవద్గీత

గరిడేపల్లి డిసెంబర్ 1 (నిజం చెపుతాం) మానవుడు ఎలా బ్రతకాలి అని నేర్పేదే భగవద్గీత అని పూజారి సతీష్ అన్నాడు. సోమవారం రోజు గీత జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏ సమస్యకైనా భవద్గీతలో పరిష్కారాలు దొరుకుతాయని, కొంతమంది భవద్గీతను వక్రీకరించి విషాద సమయాల్లో పెట్టే విధంగా చూస్తున్నారు కానీ, అది సరైనది కాదు అని అన్నారు. ప్రతి ఇంట్లో కూడా భగవద్గీత తప్పకుండా ఉండాలని. భవిష్యత్ తరాలకు భగవద్గీత ఆవశ్యకతను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నలజాల రామారావు, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, మండాది వెంకయ్య, భక్తులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జర్నలిస్టుల పోరుబాట- పుష్కర కాలం నిర్లక్ష్యంపై ఉక్కుపాదం!

డిసెంబరు 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)డిసెంబర్ 3న హైదరాబాద్‌లో మహా ధర్నాబీ ప్రభుత్వాల హామీల మోసంపై (టియుడబ్ల్యూజే- ఐజేయు )జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య ఆగ్రహంతెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు చూపిస్తున్న నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యు డబ్ల్యూ జే ఐ జే యు ఉద్యమబాట పట్టిందన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు మహా ధర్నా ను విజయవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు దాదాపు పన్నెండేళ్లుగా (పుష్కర కాలంగా) అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఈ ధర్నా ద్వారా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రధాన డిమాండ్లు వారి సంక్షేమానికి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి.ఉద్యోగులకు అందించే



తరహాలో జర్నలిస్టులకు కూడా మెరుగైన హెల్త్ కార్డుల పంపిణీని చేపట్టాలి.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి.ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా నుండి జర్నలిస్టులందరూ భారీ సంఖ్యలో తరలి వచ్చి, ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని వెంక గారి భూమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ టి. యోగేష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులు జల్దా మనోజ్, సట్ల హనుమాన్లు, సభ్యులు జహిర్ హైమద్, బి. భాను చందర్, డి.ఎస్. మధు, ప్రసాద్, నరేష్, రాజేశ్వర్, ఇంతియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ ఎంపీ సోయం

**- బోథ్ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్**

నేరడిగొండ డిసెంబర్ 01(నిజం న్యూస్, రిపోర్టర్ ):ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ రోజు మాజీ ఎంపీ సోయం బాపురావుతో కలిసి పాలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.రైగూడ (ఇచ్చోడ)కు చెందిన ఇస్రూ, మందపల్లి (ఇంద్రవెల్లి)కు చెందిన కిషన్, మనకపూర్ (నార్నూర్)కు గ్రామానికి చెందిన సాగర్, నావెగాం (ఇచ్చోడ) చెందిన మనుదాస్ లను రిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం,



రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ని కోరారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**- ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్ర సావిత్రి యాదగిరి**



నాగారం డిసెంబర్ 01. నిజం చెపుతాం ఫణిగిరి సర్పంచిగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎర్ర సావిత్రి యాదగిరి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పనిగిరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ గా నేను పోటీలో ఉన్నాను. గ్రామ ప్రజలు చేరదీసి గెలిపిస్తే గ్రామం పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధితో పాటు, ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని అన్నారు. సేవకురాలుగా సేవ చేసి గ్రామా రుణం తీర్చుకుంటానని తెలిపారు. నాకు అవకాశం కల్పించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేసి నన్ను ఫణిగిరి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామపంచాయతీ ప్రజలను వేడుకుంటున్నాను. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు స్థానిక ఎంపీ, ఎమ్మెల్సీ ఎమ్మెల్యే లతో రావలసిన గ్రామపంచాయతీ పండింగ్ తో పాటు, వారి వారి కోటాల నుండి నిధులు తీసుకొచ్చి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఆమె అన్నారు

# గీతా చూపిన మార్గంలో నడుచుకోవాలి

**- సినీయర్ పిరమిడ్ మాస్టార్ సునీత వెంకట్**

తలమడుగు డిసెంబర్ 01( నిజం చెపుతాం ప్రతినిధి): ప్రపంచ మానవులకి దారి చూపిన గీతా మార్గం లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత వెంకట్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని పరమాంస సద్గురు పులాజి బాబా ధ్యాన కేంద్రంలో గీతా జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సునీత వెంకట్ మాట్లాడుతూ మానవ జీవికి గీత ఎంతో అవసరం అన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని కోరారు ప్రతిరోజు ప్రతి ఒక్కరూ భగవద్గీత పట్టణం తో పాటు ధ్యానం చేయాలని కోరారు ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు గీతా జయంతి సందర్భంగా తలమడుగు గ్రామానికి చెందిన కాటి పెల్లి లక్ష్మి దేవి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు ఉచితంగా పూలాజి బాబా



జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో పులాజి బాబా ధ్యాన కమిటీ అధ్యక్షులు కాటిపల్లి సురేష్ రెడ్డి ఉపాధ్యక్షులు నీలగిరి అశోక్ ప్రధాన కార్యదర్శి సునీత రెడ్డి గ్రామ పెద్దలు కోటిపల్లి అశోక్ రెడ్డి. కాటిపిల్లి కేశవరెడ్డి ఉషా రెడ్డి బాగిడి భూమయ్య రాధవ్వ. భోజమ్మా నారాయణ తదితరులు పాల్గొన్నారు

# గురుస్వాములు లేనిదే అయ్యప్ప మాల లేదు





**- అయ్యప్పలకు దిశ నిర్దేశం చేసేది గురుస్వాములే**

**- గురుస్వాములే దైవ స్వరూపులు**

**- సిరికొండ శ్రీనివాస్-శైలజ దంపతులు**

చౌటుప్పల్,డిసెంబర్ 01(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోనిశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో డిసెంబర్ 01సోమవారం శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ మరియు సాయంత్రం దేవాలయంలో మహా పడిపూజా,అల్పాహారం కార్యక్రమాన్నిసింగిరికొండ శ్రీనివాస్-శైలేజ దంపతులు,కూతురు అల్లుడు తల్లం వైష్ణవి-సంతోష్ కుమార్,కుమారుడు సింగిరికొండ మనీష్ కన్నెస్వామి కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ..ఈ సంవత్సరం మా కుమారునికి అయ్యప్ప మాల వేపించి మేము ధన్యులం అయినాము.అయ్యప్ప మాలలో ప్రతి ఒక్క అయ్యప్ప స్వామి పురషులను స్వామి అని, మహిళలను మాత అని సంబోదిస్తూ పిలుస్తారు.గురుస్వాములు లేనిదే అయ్యప్ప మాలలేదు.అయ్యప్పలకు దిశ నిర్దేశం చేసి మంచిమార్గంలో నడిపించే దైవ స్వరూపులే గురుస్వాములు అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయ అధ్యక్షులుకామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి,ఉపాధ్యక్షులు తూర్పటి శంకర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు,అంతటి రాముగౌడ్,కంచరకుంట్ల వెంకటరెడ్డి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,ఉష్కాగుల నాగరాజు గౌడ్,గుత్తికొండ సుధీర్,బోరేం రాజశేఖర్ రెడ్డి,బొడిగె బాలకృష్ణ గౌడ్,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్,పల్సం రాజేష్ గౌడ్,బద్దం మధుసూదన్ రెడ్డి,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలాగోని మల్లేశం గౌడ్,దొడ్డి అఖిల్, జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,మంద విజయ్ రెడ్డి,ఎస్ఆర్సి తెజేశ్వర్,ఉప్పు దుర్గసాయి,చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి,జోగేరందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు

**- పాశం సంజయ్ బాబు ముదిరాజ్**

చౌటుప్పల్,డిసెంబర్01(నిజం చెపుతాం) చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు ముదిరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల ఐలయ్యను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాశం సంజయ్ బాబు ముదిరాజ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి



చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలమోని శ్రీకాంత్,పాశం రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో ఊరి బయటే వైన్ షాపులు



**- ఒంటి గంటకే షాపులు ఓపెన్**

మునుగోడు నవంబర్ 01నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపుల నిర్వహణ విషయంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల ప్రకారమే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఊరి బయటే వైన్ షాపులను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే విక్రయాలు మొదలు పెట్టారు.. సాయంత్రం 6 గంటలకు పర్మిట్ రూంలోకి అనుమతిస్తున్నారు. మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని పలు సూచనలు చేశారు రాజ్ గోపాల్ రెడ్డి వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు.. మద్యం టెండర్ల డ్రాలో కొన్ని మద్యం షాపులు స్థానికులు మరికొన్ని స్థానికేతరులు దక్కించుకున్నారు..

**మద్యం షాప్ టెండర్లు దక్కించుకున్న యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి..**

మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో హైదరాబాదులోని తన నివాసంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మద్యం షాపులను మధ్యాహ్నం 1:00 తర్వాత తెరవాలని, 6 గంటల నుండి పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని సూచించారు. రాజగోపాల్ రెడ్డి సూచించిన అంశాలకు లోబడి మద్యం షాపులు నిర్వహిస్థామని మాట ఇచ్చారు మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు.. ఈరోజు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి.. మునుగోడు నియోజకవర్గం లోని మండలాలలో ఊరి బయటే మద్యం దుకాణాలను ప్రారంభించి మధ్యాహ్నం 1:00 గంటల నుండి విక్రయాలు ప్రారంభించారు...

# పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజ్ విద్యార్థినిలు

**- ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం- ప్రిన్సిపల్ టి.విజిత**

చౌటుప్పల్,డిసెంబర్01(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల,కళాశాలకు చెందిన విద్యార్థినులు సోమవారం చౌటుప్పల్ పట్టణంలో గల పోస్ట్ ఆఫీస్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి.విజిత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత అంటే డబ్బును సమర్థవంతంగా నిర్వహించగల జ్ఞానం,నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు.ముఖ్యంగా బడ్జెట్,పొదుపు, పెట్టుబడి,రుణం,ఆర్థిక సేవలను అర్థం చేసుకోవడం వంటివి నేర్చుకోవాలన్నారు.ఈ ఆర్థిక అక్షరాస్యత వల్ల వ్యక్తిగత,ఆర్థిక,స్థిరత్వం,భద్రత మరియు భవిష్యత్తు లక్ష్యాలను



సాధించడంలో సహాయపడుతుందని తెలిపారు.పోస్ట్ మాస్టర్ బి.రమేష్ విద్యార్థినిలకు పోస్ట్ ఆఫీస్ సేవలు మరియు పాలసీలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కోనాపూర్ ఏకగ్రీవ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్





**- ఎరుకల వెంకటేష్ గౌడ్.**

తుర్కపల్లి, డిసెంబర్ 01(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని కోనాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏక గ్రీవంగా ఎన్నికైన చాడ భాస్కర్ రెడ్డిని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం రోజున తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దానావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దానావత్ భాస్కర్ నాయక్, జిల్లా ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గొప్ప లింగా రెడ్డి,బీర కాయల అనీల్ కుమార్,ధ్యాన బోయిన బొందయ్య,దత్తాయపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## బహదురుపేట పెద్ద చెరువు సుందరీకరణకు 3.14 కోట్లతో శ్రీకారం

ఆలేరు డిసెంబర్ 1 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపేట పెద్ద చెరువు అభివృద్ధికి కీలకమైన అడుగు పడింది.అమృత్ 2.0 కార్యక్రమం ద్వారా చెరువు సుందరీకరణ పనులకు ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు ₹3.14 కోట్లు వ్యయంతో చేపట్టబోయే పనులను సోమవారం నాడు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూమిపూజ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి,ప్రజావసరాల మెరుగుదల,చెరువుల పునరుద్ధరణ వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.బహదురుపేట పెద్ద చెరువు సుందరీకరణ పూర్తయ్యే సరికి ఆలేరు పట్టణానికి ఒక కొత్త అందం,మరింత ఆకర్షణీయమైన వాతావరణం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్,గ్రీన్ బెల్ట్,లైటింగ్,పార్కు అభివృద్ధి వంటి సౌకర్యాలను దశలవారీగా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ విభాగం ఎస్.ఇవెంకటేశ్వర్లు,డి.ఇ.ఇ మనోహర్,మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,ఏ.ఈ లోకేష్,పట్టణ ప్రజలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.అధికారులు చెరువు పరిసరాలను పరిశీలించి,త్వరితగతిన నాణ్యమైన పనులు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సూచించారు.



# ఎయిడ్స్‌పై చైతన్యం పెంచి వ్యాధిని అరికట్టాలి







**- ఎన్సీసీ అధికారి దూడల వెంకటేశ్**

ఆలేరు డిసెంబర్ 1 (నిజం చెపుతాం) ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరం అని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేశ్ అన్నారు.సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆలేరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు,ఎన్సీసీ కాడెట్ల కోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత ముఖ్యంగా టీనేజ్ వర్గం ఎయిడ్స్ వ్యాధి గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉంటేనే సమాజంలో చైతన్యం పెరుగుతుందని,అందరూ కలసి పనిచేసినప్పుడే వ్యాధిని అరికట్టగలమని పేర్కొన్నారు.నిశ్శబ్దాన్ని ఛేదించాలి,ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలి అని పిలుపునిచ్చారు.పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రావుల సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సైదులు మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి మనిషి హక్కు అని,ఎయిడ్స్ వంటి మహమ్మారులను ఎదుర్కోవాలంటే విద్యార్థుల్లోనే చైతన్యం మొదలుకావాలని సూచించారు.ముందుగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నరేంద్ర స్వామి,జిత్త సైదులు,పరమేష్,శంకర్ రెడ్డి,మేఘరాజు,శ్రీదర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల సర్పంచ్ గా గెలిపిస్తే చిల్కానగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

**- సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్**



ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 1(నిజం చెపుతాం)ఆత్మకూరు ఎం మండలంలోని పల్లెర్ల గ్రామంలో సీపీఎం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య మూడో వార్డ్ అభ్యర్థి కసరవేణి మమత లింగస్వామి ఈరోజు ఉదయం చిల్కానగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ఓటర్లను తనకు రాబోయే గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కన్నెబోయిన పెద్ద లక్ష్మమ్మ ను కోరుతూ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి నోముల మల్లయ్య గౌడ్ నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి ఏనుగు మోహన్ రెడ్డి మంగ శీను మల్లేష్ అర్జున్ నరేష్ నవీన్ ఉదయ్ మంజుల రజిత అరుణ యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవ వికాస మంత్రం-భగవద్గీత

ఆలేరు డిసెంబర్ 1 (నిజం చెపుతాం) సర్వ మానవ వికాస మంత్రం గీత అనే భావంతో ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంచీపీఠం ఆస్థాన పండితులు శ్రీ లక్కావజ్జుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి ముఖ్య అతిథిగా హాజరై భగవద్గీత యొక్క మహత్తును వివరిస్తూ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మంలోని పవిత్ర గ్రంథం భగవద్గీత పుట్టినరోజును గీతా జయంతిగా ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు జరుపుకుంటామని తెలిపారు.అర్జునుడు యుద్ధభూమిలో కర్తవ్యంలో తడబాటుకు గురైనప్పుడు శ్రీకృష్ణుడు ఇచ్చిన ఉపదేశమే భగవద్గీత అని,ఇవి అర్జునునికే కాక మానవులందరికీ మార్గదర్శక శిఖరం అని చెప్పారు.భగవద్గీతలోని 701 శ్లోకాలు,18 అధ్యాయాల సారాంశం ఒక్క వాక్యంలోనే ఉందని, అదే యోగః కర్మసు కౌశలం ప్రతి పని ధర్మబద్ధంగా, నిపుణతతో చేయాలని,పనిని తప్పించుకోవడానికి వంకలు వెతకరాదని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల వ్యవహర్త బండిరాజుల శంకర్ సార్ మాట్లాడుతూ ప్రతి




ఇంటిలో భగవద్గీత తప్పనిసరిగా ఉండాలని,ప్రతి ఒక్కరూ గీతా పారాయణం చేస్తూ జీవన విధానంలో ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్,అధ్యాపకులు జూకంటి సిద్ధులు,భీమేష్,రమేష్, వాణిశ్రీ,పరమేశ్వరి,అన్నపూర్ణ,ప్రసన్నలక్ష్మి,భవాని,దీపిక, కవిత,స్వరూప,పావని,పద్మలత,శ్వేత,భవాని,మౌనిక,మమత,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# టి.ఆర్.పి మండల అధ్యక్షులుగా కడ్తాల యాదగిరి

**- ప్రధాన కార్యదర్శిగా ఆరూరు శివ ప్రజాపతి**

చౌటుప్పల్,డిసెంబర్01(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి.ఆర్.పి)ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల ఇన్చార్జి కడ్తాల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్ర కమిటీ ఆదేశాలతో చౌటుప్పల్ మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా కడ్తాల యాదగిరి,ప్రధాన కార్యదర్శిగా అరూర్ శివ ప్రజాపతి, ఉపాధ్యక్షులుగా పోలేపల్లి ప్రవీణ్ ప్రజాపతి,ఎర్ర రాజు యాదవ్,కార్యదర్శిగాఉడుగు మహేష్ గౌడ్,ప్రచార కార్యదర్శిగా ఎలుకరాజు నరేష్ రజక,కోశాధికారిగా రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు జిల్లా సాయి ముదిరాజ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కడ్తాల యాదగిరి మాట్లాడుతూ.ఎమ్మెల్సీ



తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలను కలుపుకొని గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,డిసెంబర్01(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రం వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించారు.డిసెంబర్01 సోమవారం 22వ రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మారుపాక అయోధ్య గౌడ్–పారిజాత దంపతులు,వారి కుమారుడు పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పందుల రాజేష్ గౌడ్ గురు స్వామి,పాండురంగ ఆటోమొబైల్స్ యజమాని పగిడాల దేవేందర్ రెడ్డి–భవాని దంపతుల కుమారులు శ్రీకాంత్ రెడ్డి,ఆకాష్ రెడ్డిలు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం మా పూర్వ జన్మ సుకృతం అని అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని అయురు ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,ఉష్కాగుల శ్రీశైలం గౌడ్,దాసరి మురళి స్వామి,వంగూరి శ్రీను,చెవగొని గణేష్ గౌడ్,మార్గం శేఖర్,బందారాపు శివ గౌడ్,అందొజు సన్నిధ్ చారి,అప్పడి శేఖర్ రెడ్డి,బోడిగే భాను గౌడ్,చెరుకు చైతన్య,చందు గౌడ్,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,కల్యాణ్ స్వామి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

కాకినాడ, నవంబర్ 30 (నిజం ప్రతినిధి): మానవజాతి మనుగడకు సవాలుగా మారిన ఎయిడ్స్ వ్యాధిని అరికట్టి ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరమాండల్ మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు గౌరీ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలిసో తెలియకో చేసిన పొరపాటు కారణంగా ఎక్కువ పేద కుటుంబాలు ఈ వ్యాధి భారిన పడుతున్నారని అన్నారు. ఈ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఎయిడ్స్ రహిత సమాజానికి యువత కృషి చేయాలని గౌరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీదేవి, లక్ష్మీ సృజన, మోహిని



కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ సువర్ణ రాజు, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పిజిఆర్ఎస్

కాకినాడ, నవంబర్ 30 (నిజం ప్రతినిధి) ఏపీఎస్ఆర్టీసీ కి సంబంధించిన ఒక ఉద్యోగి పి లోవరాజు, ఆర్టీసీలో లక్షల రూపాయల కుంభకోణం జరిగిందని నవంబర్ 3 2025న పి జి ఆర్ ఎస్ లో కంప్లైంట్ చేయగా, నెలరోజులువుతున్న, ఎటువంటి సమాధానం రాకపోవడంతో1100 కి కాల్ చేయగా, తమ ఫోన్ నెంబర్ పై కానీ తన ఆధార్ కార్డు నెంబర్ పై కానీ ఎటువంటి ఫిర్యాదు అందలేదని చెప్పడంతో ఒక్కసారిగా ఆయన అవాక్కయ్యారు, గతంలో కూడా పీజిఆర్ఎస్లో,ఒకరి కంప్లైంట్ నెంబర్ పై మరొకరి కంప్లైంట్ నెంబరు వేసి సమస్య పరిష్కారం చేసినట్లుగా అధికారులు చూపించారు, అప్పట్లో ఆన్లైన్లో చెక్ చేయగా ఒకరి సమస్యకు మరొక సమస్యని నెంబర్ ఇచ్చి క్లోజ్ చేసినట్టుగా తెలియడంతో సదరు అధికారులు అడగగా కంప్యూటర్ మిస్టేక్ అని చెప్పారు, ఇదేవిధంగా గతంలో సిహెచ్ కృష్ణ, డి శ్రీనివాసరావు, పి యజమాని, అనే ఆర్టీసీ ఉద్యోగులు కంప్లైంట్ ఇచ్చినప్పటికీ వారి ఫిర్యాదు నెంబర్లను కాకుండా ఫోటోలు కూడా మార్చేసి, ఫిర్యాదు క్లోజ్ చేయడం జరిగింది, సదరూ బాధితులు పి జి ఆర్ ఎస్ లో అధికారులను అడగగా



కంప్యూటర్ మిస్టేక్ అని సమాధానం చెప్పారని, ఇది కేవలం ఆర్టీసీ ఉద్యోగులకేనా లేక మిగతా అర్జీదారులకు కూడా ఇలానే కంప్యూటర్ మిస్టేక్ జరుగుతుందా? అని బాధితుడు మీడియాకు తెలియజేశాడు.కంప్లైంట్ ఇచ్చిన దగ్గర నుండి ఆర్టీసీ అధికారులు,తనని మానసికంగా, శారీరకంగా, చాలా ఇబ్బందులు గురి చేస్తున్నారని దీనిపై కలెక్టర్ చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, బాధితుడు మీడియాకు తెలియజేశాడు.

# సింగంపల్లి, సి.పి రెడ్డి నగర్ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి






**- ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు...**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కలెక్టరేట్ రాజమహేంద్రవరం :రంగంపేట మండలం, సింగంపల్లి గ్రామంలో సి.పి రెడ్డి నగర్ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సి పి రెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పేదలు సోమవారం రాజమహేంద్రవరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ముందుగా హైవే రోడ్డు నుండి ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, నేతృత్వంలో జరుగగా, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, పిడిఎస్యు ( వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి లు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సింగంపల్లి గ్రామంలో సుమారు 12 ఎకరాలు సీలింగ్ భూమి లో, ఇల్లు లేని నిరుపేదలు, 200 మంది ఇల్లు నిర్మించుకుని, ఆ కాలనీకి సి.పి రెడ్డి నగర్ గా నామకరణం చేసుకొని, గత 25 ఏళ్లుగా జీవిస్తున్నారని, ఆ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తుప్పల్లో, డొంకల్లో, చీకటిలో పూరిగుడిసెలో కాపురాలు చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులు వాగ్దానాలు చేసి , తర్వాత పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రకటించిన జీ.వో ప్రకారం మూడు సెంట్లు చొప్పున పేదలకు , సీ.పీ రెడ్డి నగర్ లో పట్టాలు మంజూరు చేయాలని, రోడ్ లు, డ్రైనేజీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు చెక్క సత్తిబాబు, రాయుడు కన్నారావు, ద్రాక్షావల్లి, సీతారాం, దంగేటి రత్నం, సూర్యారావు, లక్ష్మి, తలుపులమ్మ, చిక్కాల దుర్గమ్మ, అర్జున్, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు



**- ఇంచార్జ్ మునిసిపల్ కమిషనర్ కమిషనర్.**

కాకినాడ, డిసెంబర్ 1 (నిజం ప్రతినిధి):నగరంలో కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్వివి సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం ఉదయం జగన్నాథపురం ప్రాంతంలోని 25వ డివిజన్ పరదేశమ్మపేట, నాగరాజుపేటలలో శానిటేషన్ నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడి టీ స్టాల్ వద్ద టీ గ్లాసులు రోడ్డుపైన పడేయడం గమనించిన కమిషనర్ సత్యనారాయణ టీ షాప్ యజమానిని పిలిపించి తక్షణమే గ్లాసులు తొలగించాలని ఆదేశించారు. ఇకముందు కూడా చెత్తను రోడ్డుపై పడేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్‌లో ప్రజలను పలకరించిన ఇంచార్జ్ కమిషనర్, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త సేకరణకు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పౌరులు పురమిత్ర యాప్‌ను వినియోగించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. నగర ప్రజలకు క్లీన్ సిటీపై అవగాహన కల్పించి వారిని స్వచ్ఛ నగరంలో తీర్చి దిద్దడంలో భాగస్వామ్యం చేస్తామని కమిషనర్ సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దళే పృథ్వి చరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీతో ప్రతి నెల ఒకటో తేదీన రాష్ట్రంలో పండగ వాతావరణం





**- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు.**

కాకినాడ నవంబర్ 30 (నిజం ప్రతినిధి):ప్రతి నెల ఒకటో తేదీ రాష్ట్రంలో పండుగ వాతావరణాన్ని తలపిస్తూ అర్హులైన ప్రతి పౌరుడి ఇంటి వద్దకే పెన్షన్లు చేరే విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన కొనసాగిస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం 30 వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వర్షాన్ని లెక్కచేయకుండా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వయంగా పాల్గొని వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ మొత్తాన్ని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ పృధ్వి చరణ్ లతో కలిసి అందజేశారు. ఇంటివద్దనే పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు భావోద్వేగానికి గురై ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి నెలలో ఒకటో తేదీ ప్రజలకు పండుగలా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా, ఎవరి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందించే వ్యవస్థను కూటమి ప్రభుత్వం స్థిరపరచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటలలోపు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ పంపిణీని పూర్తి చేయడం జరుగుతుందని, పెన్షన్ పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బచ్చు శేఖర్, అద్దేపల్లి గంగరాజు, పాబోలు పున్నయ్య, మురళి, పంది లక్ష్మి, చెక్కా రమేష్, వైకుంఠరావు, నాగలక్ష్మి, సుబ్రహ్మణ్యం, వంకాయల కృష్ణ, అపరంజి, నారాయణ, కుమార్, పంది సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ సతీష్ రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 1..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉండూరు పి.ఏ.సి.ఎస్.త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు చాగంటి సతీష్,ఉంగరాల వీర్రాజు,దవులూరి శ్రీను, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు తదితర కూటమి నాయకులు సంయుక్తంగా వృద్ధాప్య,అంగ వైకల్యం,వితంత పింఛన్లు అందజేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ రావు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# రధశాల ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 1.. నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో స్వామివారి రథశాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. తొలుత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. గత కొన్ని సంవత్సరాలనుండి రథం వర్షానికి తడవడం చూసి, రథం రక్షణ ఏర్పాట్లు చేయాలని దాత శ్రీకాకోళ్లపు సూర్యనారాయణ (చిన్ని స్వామి) కు మంత్రి సుభాష్ సూచించారు. వెంటనే రథం పాడవకుండా రథసాల నిర్మించడంపై మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రధశాల నిర్మించిన దాతను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెరుకుపల్లి గణేష్ శర్మ, ఆలయ ఈవో సిహెచ్ సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, సుతాపల్లి వీరబాబు, బద్రి యాదవ్, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# గోదావరి డెల్టాను పూర్తిగా ఆధునికీకరణ

**- రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం...**
**- పుష్కరాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం కృషి..**
**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) ధవలేశ్వరం బ్యారేజ్: గోదావరి డెల్టాను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ధవలేశ్వరం బ్యారేజీ వద్ద తూర్పు డెల్టాకు రబీ సాగు నీటి విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోదావరి నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు డెల్టా వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, సహచర ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లతో కలసి రబీ సాగు నిమిత్తం తూర్పు డెల్టాకు సాగునీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం బ్యారేజీ నిర్వహణ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై, మరమ్మతులకు నోచుకాలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ.150కోట్లు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. కాటన్ మహాశయుడు 150 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వ్యవస్థను తిరిగి మనం రక్షించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రైడర్ సర్వే నిర్వహించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన తర్వాత గోదావరి డెల్టా పూర్తిగా ఆధునీకరించడానికి అంచనాలు సిద్ధం చేస్తారని తెలిపారు. లాకులు, స్లూయిజ్లు, యూటీలు, మురుగునీటి పారుదలవ్యవస్థ మొత్తం అన్నిటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. దాన్ని సాధించడం కోసం ప్రజా ప్రతినిధులు అందరూ కలసి కృషి చేస్తామన్నారు. అలాగే గోదారమ్మ ధవళేశ్వరం నుంచి గౌతమీ, వశిష్టలుగా సముద్రం వైపుకు వెళుతుందని, ఈ పవిత్ర ప్రాంతంలో పుష్కరాలకు చేయాల్సిన కార్యక్రమాలను పెద్ద ఎత్తున రూపొందించుకుని విజయవంతం చేయడం కోసం ముందుకు వెళ్తామన్నారు. రైతాంగానికి కూడా ఆదాయం వచ్చే విధంగా అన్నదాతలకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా, లాభాలు వచ్చే విధంగా చేయడానికి ప్రణాళికలతో రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పండించిన పంటను అమ్ముకుంటే ధాన్యం సొమ్ములు జమ కావటం గగనమయ్యేదన్నారు. కూటమి ప్రభుత్వంలో 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతులు ఖాతాలో జమ చేస్తామని చెప్పిన, నాలుగైదు గంటల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కృషిని అన్నదాతలు, ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మహిళ సెక్యూరిటీ గార్డ్‌ను కాళ్లు పట్టుకుని క్షమించమన్న సిఐటియు ధర్మ...

**- సంవత్సరం పాటు విధులకు నిలుపుదల**





కాకినాడ,డిసెంబర్ 1 (నిజం ప్రతినిధి): కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డ్ ఫోన్ల ద్వారా లైంగిక వేధించిన సిఐటియు ప్రతినిధి అధ్యక్షుడు ధర్మాను విధుల నుండి తొలగించాలని సోమవారం ఉదయం సెక్యూరిటీ గార్డ్ ఎఫ్ ఆర్ ఎస్ కార్యాలయం వద్ద బాధిత కుటుంబీకులు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ఆందోళనలు జరిగాయి. మహిళా సెక్యూరిటీ గార్డ్ కు న్యాయం చేయాలని వారికి మద్దతుగా యూనియన్ గౌరవాధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిళా సెక్యూరిటీ గార్డు పై ఫోన్లో ద్వారా లైంగిక వేధింపులు గురిచేసిన సిఐటియు ధర్మాపై ఆసుపత్రి సూపరిన్టెంట్ కి, కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ కి శనివారం ఫిర్యాదు చేయడం జరిగిందని కాంట్రాక్టర్ వారు ధర్మాను పిలిపించి మాట్లాడతానని, సోమవారం లోపు ఈ సమస్యను తెలుస్తామని బాధితు కుటుంబానికి హామీ ఇవ్వడంతో వెళ్లడం జరిగిందని. సోమవారం ఉదయం బాధిత కుటుంబాలు యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేయగా కాంట్రాక్టర్ వారిని పిలిపించడం జరిగిందని ఆయన అన్నారు. మాజీ సర్పంచ్ మరియు సిఐటియు జిల్లా నాయకులు పలివేల వీరబాబు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ విజయ్ కుమార్ సమక్షంలో మహిళా సెక్యూరిటీ గార్డ్ పై లైంగిక వేధింపులు గురిచేసిన ధర్మాను తీసుకురావడం జరిగింది. సిఐటియు ప్రతినిధులు ఇప్పటికైనా వాస్తవ వాస్తవాలు తెలుసుకొని పత్రిక ప్రకటన ఇస్తే బాగుంటుందని, లైంగిక వేధింపులకు గురిచేస్తున్న వారిని సమర్థించొద్దని, ప్రజా సంఘాల ఉద్యమాలతో పాటు సంఘాల ప్రతినిధులకు మహిళలను గౌరవించడం నేర్పించండి అని,ఇంతకుముందు ఒక మహిళ సెక్యూరిటీ గార్డ్ నీదే విధంగా వేధింపులకు గురి చేశారని, ఈమె రెండో మహిళ అని, సిఐటియు సానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఉంటున్న మహిళ కుమార్తె అని, కుటుంబంలో అన్యోన్యంగా బతికే కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య చిచ్చులు పెట్టే పద్ధతులు కాపురాలు విడదీసే తప్పులను చేసేవారిని ప్రోత్సహించకండి అని, ఇలాంటి సంఘటనలు మరొక్క ఏ మహిళా సెక్యూరిటీ గార్డుకు జరిగిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ధర్మ ఏ తప్పు చేయలేదని పత్రిక ప్రకటించిన సిఐటియు ప్రతినిధులు తప్పు చేశానని మీ ముందే ఒప్పుకున్నాడని విషయాన్నిగుర్తు ఎరగాలన్నారు. కార్యక్రమంలో మహిళా సెక్యూరిటీ గార్డు మద్దతుగా మధు, కాటూరి రాజు, దుర్గా, మీరాభి, తదితరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ

**- కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం...**
**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కొత్తపేట: కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో, నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. సోమవారం చొప్పెల్ల లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను ఆయన అందజేశారు. నియోజకవర్గంలో 52 వితంతు నూతన పింఛన్లు మంజూరు అయ్యాయని, ఆత్రేయపురం మండలంలో 09, రావులపాలెం మండలంలో 13, కొత్తపేట మండలంలో 14, ఆలమూరు మండలంలో 16 మొత్తం 52 మంది లబ్ధిదారులకు డిసెంబర్ నుంచి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 42,257 మందికి ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని ఆయన తెలిపారు.మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.43 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి కొల్లు రవీంద్ర





మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర విస్తృతంగా పర్యటించారు.స్థానిక సమస్యల గురించి ప్రజలతో చర్చించారు.అలాగే సామాజిక పింఛన్లను పంపిణీ చేసారు.టీ కోట్లలో కొద్దిసేపు సరదాగా గడిపారు.కూటమి నాయకులతో తేనీరు సేవించారు.తొలుత ఉదయం పట్టణంలో మంత్రి పర్యటన చేశారు.స్థానిక 16వ వార్డులో మంత్రి కొల్లు రవీంద్ర పింఛన్లను లబ్ధిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతినెల పింఛన్ దారులకు మొదటి తారీకునే పింఛన్లు అందచేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం అవలంబించిన విధానం సరైనది కాదని విమర్శించారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పింఛన్లను చాలా పారదర్శకంగా అందచేస్తున్నామని చెప్పారు.ఈ విషయంలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.అనంతరం స్థానిక 16 వ వార్డులో మంత్రి పర్యటించారు.స్థానికులతో కొద్దిసేపు ముచ్చటించారు.అలాగే స్థానిక రేవతీ సెంటర్ లోని ఆర్. కె.గుడ్ టైమ్స్ లో మంత్రి కొల్లు రవీంద్ర కూటమి నాయకులతో కలిసి తేనీరు సేవించారు.ఆయనే స్వయంగా టీ కాసారు.సరదాగా కబుర్లు చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు,టిడిపి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్,సుధాకర్,బచ్చుల అనిల్, లోగిశెట్టి వెంకట స్వామి,లంకిశెట్టి నీరజ, జన సేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ,బిజెపి నాయకులు సోడిశెట్టి బాలాజీ,పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ అంతం-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో...డిసెంబర్ 1.. నిజం చెపుతాం న్యూస్ ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత లేకుండా వారికి చేయూత, సంరక్షణ అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చక్రధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్ జయప్రద, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబురావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పలు నర్సింగ్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తంగూటిలో.."కారు"చిచ్చు





**- రాత్రికి రాత్రే మారిన రాజకీయాలు..**

**- ఇదేమి రాజకీయాలు..**

**" ఛీ" కొడుతున్న ఓటర్లు..**

చర్ల డిశంబర్ 1(నిజం చెపుతాం)

హస్తం గూటిలో కారు చిచ్చు రేపింది దీంతో రాత్రికి రాత్రే రాజకీయాలు రంగులు మారాయని చెప్పాలి! నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ తరుపున అభ్యర్థుల ఎంపిక కీలకంగా వ్యవహరించిన నాయకులు కారు నాయకుల ఎంట్రి తో రాత్రికి రాత్రే వారి వెంట ప్రయాణం మొదలెట్టారు.అంతటితో ఆగకుండా కారు పార్టీ అభ్యర్థుల వెంట ప్రచారం ప్రారంభించారు.ఇది చూసిన ప్రజలు, కార్యకర్తలు కంగుతిన్నారు.ఒక్కసారిగా ఇటు వారు అటు అటువారు ఇటు ప్రచారం నిర్వహించడంతో ప్రజలు సైతం ముక్కున వేలేసుకున్నారనే చెప్పాలి. మండలంలో కొన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉండడంతో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పొత్తులు పెట్టుకోవడం ఇటు పార్టీ కార్యకర్తలు ఓటర్లు కంగు తింటున్నారు. ఇదేమి నీతిమాలిన రాజకీయాలు ఓటర్లను తప్పుదారి పట్టించేందుకు రాజకీయ నాయకులు ఆడే చదరంగం లో కార్యకర్తలు బలైపోతున్నారనేఆరోపణలు గుప్పమంటున్నాయి....

**రాజకీయ పార్టీ నాయకుల వైఖరితో పెదవి విరుస్తున్న ప్రజలు..**

రాజకీయ నాయకులు క్షణానికో రంగు మరుస్తుండడంతో ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి దాపురించిందనే చెప్పాలి! స్థానిక సంస్థల ఎన్నికల వేళ పార్టీల నాయకుల నిజమైన రంగులు బయటపడుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. సొంత మాటలు నెగ్గించుకోవడానికి ఆపసోపాలు పడుతుంటే! వీరు మా నాయకుల అంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.నాయకుల తీరుతో కార్యకర్తలు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు.. ఎంతో కష్టపడి మేము పనిచేస్తుంటే వీళ్లు మాత్రం క్షణానికో రంగులు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధినాయకత్వం గ్రహించాలని బాహాటంగానే డిమాండ్ చేస్తున్నారు..

# అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

**-ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (నిజం చెపుతాం) సోమవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. రూ.15 కోట్ల వ్యయంతో ఆత్మకూరు నగర అభివృద్ధి పనులకు, రూ.15 కోట్ల వ్యయంతో అమరచింత నగర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.22 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటరు భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పి. జె.పి క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కు పూల బోకె ఇచ్చి స్వాగతం పలికగా అర్చకులు




పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీత,ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 121 కోట్లతో ఆత్మకూర్ - గద్వాల హై లెవెల్ బ్రిడ్జ్‌కు శంకుస్థాపన

**- కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (నిజం చెపుతాం)

పలు భారీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి ₹121 కోట్లతో ఆత్మకూర్ %-%గద్వాల హై లెవెల్ బ్రిడ్జ్‌కు శంకుస్థాపన,₹ 23 కోట్లతో 50 పడకల ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణానికి శ్రీకారం,₹15 కోట్లతో మునిసిపల్ అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్,₹4 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభం,₹83 లక్షలతో కొత్త మార్కెట్ యార్డ్ భవనానికి శంకుస్థాపన చేశారు.. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, ఇంచార్జీ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జూపల్లి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రణాళిక సంఘం వైస్ ప్రెసిడెంట్ చిన్నారెడ్డి,ఎమ్మెల్యేలు మేఘారెడ్డి,జి.మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నివారణ చర్యలను పాటిస్తూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించాలి




**-శ్రీమతి వి.రజని సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (నిజం చెపుతాం)

సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో వనపర్తి జిల్లాలోని ఆటో యూనియన్ సభ్యులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గారు మాట్లాడుతూ హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్ మరియు అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్ నివారణ మరియు నియంత్రణ చట్టం,



2017 గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హెచ్ఐవి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మరియు ఎయిడ్స్ కంట్రోలర్ ఆఫీసర్ బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ హెచ్ఐవి ఏ విధంగా సోకుతుందో అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో హెచ్ఐవికి సంబంధించిన వార్డు వివరాలని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన హెచ్ఐవి నిర్మూలించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం రఘు, అడ్వకేట్స్ ధారా వెంకటేష్ మరియు ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**- శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం ఎస్పీ**

**- ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలు పూర్తిగా నిషేధం**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (నిజం చెపుతాం)

జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా డిసెంబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్%–%1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.,ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ..వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు" అని స్పష్టం చేశారు.అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయి. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయి%ొ% అందరూ తప్పనిసరిగా పాటించాలి" అని హెచ్చరించారు.ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందండి. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయి.పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్పీ తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం




**- కృషి చేసిన అధికారులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎస్పీ - వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (నిజం చెపుతాం)

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆత్మకూరు శంకుస్థాపనల పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పూర్తి శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది. వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సమగ్ర బందోబస్తు ఏర్పాట్లు చేసి, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేశారని ఎస్పీ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి, కానిస్టేబుల్ స్థాయి వరకు అందరూ చూపిన కర్తవ్యనిబద్ధత ప్రశంసనీయమైనది. విభాగాల మధ్య అద్భుత సమన్వయం, సమయపాలన, శ్రద్ధతో వ్యవహరించడం వలన పర్యటన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగిసింది. తమ విధుల్లో అంకితభావంతో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేకంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి




**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (నిజం చెపుతాం)

సోమవారం మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పిఓ ఏపీవోలు పోలింగ్ రోజు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తహసిల్దార్ మోహన్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి





**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**
**- వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 నిజం చెపుతాం సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.

# తండ్రి లేని పిల్లలకు చేయూత



**- భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ, ఆధ్వర్యంలో డిసెంబర్ మూడవ తారీఖున తండ్రి లేనటువంటి నిరుపేద పిల్లలకు ఉపకార వేతనాలు**

మహబూబాబాద్, 01,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) మానుకోట శాఖ అధ్యక్షులు శ్రీ ఓబిలిశెట్టి రామకృష్ణ తెలిపారు మానుకోట శాఖ వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ ఇంట్లో ఈరోజు భారత్ వికాస్ పరిషత్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం జరిగినది ఈ సందర్భంగా మానుకోట శాఖ అధ్యక్షులు ఓబిలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, హైదరాబాద్ సౌజన్యంతో విద్యా వికాస్ స్కాలర్షిప్స్ - 2025 పేరిట ఒక్కొక్కరికి 5000/- (రూపాయలు ఐదువేల) చొప్పున 11 పాఠశాలల లోని, 14 మందికి, తండ్రి లేని విద్యార్థులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు డిసెంబర్ మూడవ తారీకు బుధవారం మానుకోటలోని బ్రహ్మకుమారి కమ్యూనిటీ హాల్ నందు జరిగే కార్యక్రమానికి అర్హత ఉన్న విద్యార్థులు తల్లితో కానీ, ఆ స్కూలు టీచర్తో కానీ హాజరై పురస్కారం అందుకోవాలని తెలియజేసినారు ఇట్టి కార్యక్రమానికి మానుకోట శాఖ కార్యదర్శి జయప్రకాష్ లోయ, కోశాధికారి రేణికుంట్ల గణేష్, భారత్ వికాస్ పరిషత్ ఫౌండర్ ఎన్ వి చలపతిరావు, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వంకాయలపాటి లెనిన్ ,ప్రోగ్రాం కన్వీనర్ భూపాల్ రెడ్డి, పూనమ్ మాల్పాని,విశ్వనాథం,రాష్ట్ర బాధ్యులు వి .వి నాగేందర్, ఎన్. ప్రభాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు డాక్టర్ నాగరాజు, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ప్రక్షాళన చేయాలి



తొర్రూరు డిసెంబర్ 01(నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు అనుకూలంగా ఉండటానికి సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(%% టి యు సి ఐ )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరులో పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు టి యు సి ఐ లో చేరిన సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు బైరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రకరకాల అభివృద్ధి పనుల కోసం జరుగుతున్న నిర్మాణాలలో కొట్లాదిమంది కార్మికుల శ్రమ ఉందని అన్నారు. ఆ కార్మిక వర్గానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణానికి 25 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, పెళ్లి గిఫ్ట్ లక్ష, డెలివరీ గిఫ్ట్ లక్ష ప్రభుత్వం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ కార్మిక వర్గానికి శ్రమకు తగ్గ ప్రతిఫలం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాలను విస్మరిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని ఇది కార్మిక వర్గానికి పెద్ద నష్టం తీస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై సమరశీల పోరాటాలకు అర్థం కావాలని పిలుపునిచ్చారు. ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతు కార్మిక కర్షక ఐక్యతతో దోపిడిపై పోరాడాలని పిలుపునిచ్చారు. టి యు సి ఐ తొర్రూర్ ఏరియా అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య తో పాటుగా యూనియన్ గౌర అధ్యక్షులు యడమల పుల్లయ్య అధ్యక్షుడు వైర శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మంగళపల్లి వెంకటకృష్ణ కోశాధికారి మణికంఠ వెంకన్న తోపాటు కే వెంకన్న బి రాము జి యాకయ్య ఏరియా కయ్య డి రామ్మూర్తి మల్లేష్ అనిల్ రామకృష్ణ సుమన్ జగన్ షరీఫ్ మధురాజు జయరాజు బ్రిజిష్ తదితరులకు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి జండా కప్పి సంఘం లోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

తొర్రూరు డిసెంబర్ 01(నిజం చెప్పుతాం)ఎయిడ్స్ రహిత సమాజం కోసం సమిష్టిగా కృషి చేయాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ ను నిర్మూలించాలని ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ బి నందనాదేవి తో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని అన్నారు. హెచ్ఐవీకి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. ఏ ఆర్ టి మందులు వాడటం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అవగాహన ఉంటేనే ఎయిడ్స్ నుంచి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరాజ్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, సిహెచ్ఓ విద్యాసాగర్,డిపిఎంఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బిజేపీ నాయకుడు నరేష్ నాయక్ నామినేషన్ దాఖలు



మిడ్జిల్ డిసెంబర్ 1 (నిజం చెపుతాం) మిడ్జిల్ మండలంలోని పెద్దగుండ్ల తండా క్లస్టర్ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు నరేష్ నాయక్ సోమవారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఎన్నికల అధికారి తారా సింగ్ నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం గ్రామాభివృద్ధి, చదువుకున్న యువకులతో సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు తదితరులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శక్తి ప్రదర్శన - అంగరంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల శంకర్ నామినేషన్



మిడ్జిల్ డిసెంబర్ 1 (నిజం చెపుతాం)గ్రామ ప్రజల మద్దతుతో భారీ ర్యాలీగా నామినేషన్ %-% ఈదమ్మ తల్లి ఆశీర్వాదంతో ఎడ్ల శంకర్ నామినేషన్ దాఖలుభారీ సంఖ్యలో హాజరైన మహిళలుమిడ్జిల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల శంకర్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, కార్యకర్తల భారీ పాల్గొనుతో కార్యక్రమం ఘనంగా సాగింది. ఉదయం డిషి బాల్ రెడ్డి నివాసం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి, గ్రామ దేవత అయిన ఈదమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఎడ్ల శంకర్ , అలాగే వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు అధికారికంగా తమ నామినేషన్‌లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల శంకర్ మాట్లాడుతూ"గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సమస్యలు, రహదారులు, విద్య, యువతకు ఉపాధి వంటి ప్రధాన సమస్యల పరిష్కారమే నా ధ్యేయం. ప్రజల సహకారంతో మిడ్జిల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను" అని తెలిపారు. గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఎడ్ల శంకర్ సమాజ సేవా భావనను, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని ప్రశంసిస్తూ, ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలం, ఐక్యతను చాటే విధంగా సాగింది. ఈ కార్యక్రమంలో బాదే పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

# టి ఎఫ్ ఐ డి సి సి డ్రైన్ల పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

జడ్చర్ల డిసెంబర్ 1, (నిజం చెపుతాం) సోమవారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు 14 కోట్ల టి ఎఫ్ ఐ డి సి సి డ్రైన్ల పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి స్థానిక కౌన్సిలర్ కుమ్మరి రాజు జ్యోతి కృష్ణారెడ్డి చైతన్య చౌహాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేటి నర్సింలు మహేష్ గౌడ్ కమలం శేఖర్ నాని సన్నీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ జడ్చర్లలోని వార్డ్ 8 9 10 వార్డ్ నుండి అధిక వర్షాల వల్ల వస్తున్న నీటిని ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కౌన్సిలర్ కుమ్మరి రాజు తెలియజేశారు. ప్రజల కష్టాలను చూసి సత్వర పరిష్కారం



చూపించిన శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# కలెక్టరేట్ పరిపాలన అధికారిగా.. బాధ్యతలు స్వీకరించిన,బండి ప్రకాష్

రామగుండం డిసెంబర్1,( నిజం న్యూస్)కలెక్టరేట్ పరిపాలన అధికారిగా సోమవారం రోజున బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.



# రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు పునరుద్ధరణ..

**- ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు**



రామగుండం డిసెంబర్1, (నిజం న్యూస్)రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా.. జరుపుతున్న కృషిని మరో ముందడుగుకు తీసుకెళ్లినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ విషయం పై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు ని ప్రత్యక్షంగా కలిసి, మాట్లాడిన విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. మొదట ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం,అడ్డంకులు ఉండటం వల్ల వారు ఆ లొకేషన్‌ను రిజెక్ట్ చేశారు. కానీ మేము మళ్లీ వారిని ఒత్తిడి చేసి,ప్రీ-ఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో..రూ.50 లక్షలు ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించినట్లు ఎంపీ తెలిపారు. ఈ స్టడీని వేగవంతం చేయడానికి ఈరోజు కూడా సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపినట్లు వంశీకృష్ణ వెల్లడించారు. ఇది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకొస్తుంది. అందరూ సహకరించాలి. మీ ఆశీర్వాదంతో రామగుండంలో ఎయిర్‌పోర్ట్ వచ్చేవరకు నేను నిరంతరం కృషి చేస్తాను,అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెప్పారు.

# మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో..రివ్యూ మీటింగ్



రామగుండం డిసెంబర్ 1, (నిజం న్యూస్)రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో.. అడిషనల్ కలెక్టర్ మరియు అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే. నగర అభివృద్ధి పట్ల మరింత దృష్టి సారించారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విభాగాల పనితీరును స వీ ు క్షి స్తా , పె ం డి ం గ్ ప్రాజెక్టులు,శానిటేషన్, డ్రైనేజీ,రహదారి మరమ్మత్తు వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. తరువాత గోదావరిఖని పట్టణంలో..జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ తో కలిసి,ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా,ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన గాదె స్రవంతి-సుధాకర్ దంపతులు



రామగుండం డిసెంబర్ 1, (నిజం న్యూస్) తేదీ:-30.11.2025 ఆదివారం రోజున, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్,మనాలి ఠాకూర్ దంపతుల ఆశీర్వచనాలతో..ఎమ్మెల్యే ప్రియ శిష్యుడు గత కొంతకాలంగా..సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొని ఎన్నో సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతూ..గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ స్వచ్ఛందంగా తరలివచ్చిన జన సందోహం నడుమ అంతర్గాం మండలంలోని, ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గా,గాదె స్రవంతి సుధాకర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగినది. అనంతరం గాదె స్రవంతి సుధాకర్ మాట్లాడుతూ, ప్రజా బలంతోనే నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని గ్రామ ప్రజలంతా నా కుటుంబ సభ్యులని వారితో పాటే నేనని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని,ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తక్షణమే స్పందిస్తానని,భారీ మెజారిటీతో గెలిపించాలని నన్ను ఆశీర్వదించడని,ఈ సందర్భంగా ప్రజలను కోరడం జరిగినది. గ్రామ ప్రజానీకం మాట్లాడుతూ...గాదె స్రవంతి-సుధాకర్ ఆధ్వర్యంలో..గ్రామం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని సంక్షేమ కార్యక్రమాలు నిస్సహాయులకు అందుతున్నాయని, ప్రజా సమస్యలు గుర్తెరిగిన గాదె స్రవంతి -సుధాకర్ సరైన అభ్యర్థి అని మేమంతా పూర్తిస్థాయిలో..విశ్వ సిస్తున్నామని ఇలాంటి నాయకులే మా గ్రామానికి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తేదీ:14.12.2025 వ, రోజున,జరిగే సర్పంచి ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని సందర్భంగా.. మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో..పార్టీ నాయకులతో పాటు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.